క్లుప్తంగా

తాటిపర్తి నివాసంలో భోగి మంటలు



వై.పాలెం: భోగి మంటలు వేస్తున్న ఇన్‌చార్జి చంద్రశేఖర్

యర్రగొండపాలెం: వైఎస్సార్ సీపీ నియోజక వర్గ ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్ స్థానిక మాచర్ల రోడ్డులోని ఫారెస్ట్ బంగ్లా వద్ద నూతనంగా ఏర్పాటు చేసుకున్న తన నివాసం గృహంలో సంక్రాంతి పండగ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆదివారం భోగి మంటలు వేశారు. వైఎస్సార్ సీపీ నాయకులు కె.ఓబులరెడ్డి, సయ్యద్ జబీవుల్లా, కందూరి కాశీనాథ్, పబ్బిశెట్టి శ్రీను, ఎస్.వెంకటరెడ్డి, వాగ్యా నాయక్ పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి రూ.2 లక్షల విరాళం



విరాళం అందజేస్తున్న రంగస్వామిగౌడ్ దంపతులు

మార్కాపురం: స్థానిక లక్ష్మీ చెన్నకేశవస్వామివారి ఆలయ జీర్ణోద్ధరణ పనుల్లో భాగంగా నిర్మిస్తున్న నాలుగు రాజగోపుర ప్రాకారాలకు బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇండ్ల రంగస్వామిగౌడ్ దంపతులు ఆలయ చైర్మన్ పెనుగొండ కేశవరావుకు లక్ష వెయ్యినూట పదహారు రూపాయల విరాళాన్ని అందజేశారు. తూర్పు బజారులోని బంగారమ్మ ఆలయానికి రూ.50,116, కంభం రోడ్డులోని కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయానికి రూ.51,116ను ఆలయ కమిటీ చైర్మన్ చక్కా మాలకొండ నరసింహారావుకు అందించారు. ప్రతినిధులు రంగస్వామిని సత్కరించారు.

రాజన్న ట్రస్టు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



రక్తదానం చేసిన తహసీల్దార్ అశోక్‌కుమార్‌రెడ్డి

పొదిలి: రాజన్న చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో సోమవారం స్థానిక జూనియర్ కళాశాల ఆవరణలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. శిబిరాన్ని తహసీల్దార్ అశోక్‌కుమార్‌రెడ్డి, ఎస్సై వెంకట సైదులు ప్రారంభించారు. కార్యక్రమ నిర్వాహకులు బీరం రాజమోహనరెడ్డిని అభినందించారు. తహసీల్దార్ కూడా రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ముగ్గుల పోటీలకు విశేష స్పందన



మొదటి బహుమతి అందజేస్తున్న బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాద్‌రెడ్డి



ముగ్గులను పరిశీలిస్తున్న బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాద్‌రెడ్డి



పుల్లలచెరువు: సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్న మహిళలు

దర్శి: కళాంజలి ఈవెంట్స్ ఆధ్వర్యంలో డ్యాన్స్ మాస్టర్ డిడ్ల రమేష్ నేతృత్వంలో శనివారం నిర్వహించిన సంక్రాతి సంబరాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ముగ్గులు పోటీలు నిర్వహించి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఒంగోలుకు చెందిన విద్యార్థులతో నిర్వహించిన క్లాసికల్ డ్యాన్స్‌లు, జబర్దస్త్ టీమ్‌లు నిర్వహించిన కామెడీ షోలు అందరినీ అలరింపజేశాయి. అధిక సంఖ్యలో ప్రజలు హాజరై చప్పట్లతో హోరెత్తించారు. బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాద్‌రెడ్డిలు మాట్లాడుతూ సంక్రాతి సందర్భంగా రమేష్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. నిర్వాహకులు బిజ్జం శ్రీనివాసరెడ్డి, సోము దుర్గారెడ్డి, వెన్నపూస వెంకటరెడ్డి, వెన్నపూస బాపిరెడ్డి, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

దర్శి: సంక్రాంతి సంబరాల్లో భాగంగా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డిలు ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలకు విశేష స్పందన లభించింది. 208 మంది ముగ్గుల పోటీల్లో పాల్గొనగా అందరికీ కన్సోలేషన్ బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి పావని జానకి ఎయిర్ కండీషనర్, రెండో బహుమతి ప్రత్యూష వాషింగ్ మెషీన్, మూడో బహుమతి ఆవుల నాగఅనిత ఫ్రిజ్, నాలుగో బహుమతి పేరం మనోజ్ఞ ఎల్‌ఈడీ టీవీలు గెలుపొందారు. న్యాయనిర్ణేతలుగా ఎంఈఓ-2 రమాదేవి, సాయి నర్సింగ్ హోమ్ వైద్యులు డాక్టర్ ఝాన్సీలు వ్యవహరించారు. వారికి బూచేపల్లి వెంకాయమ్మ,శివప్రసాద్‌రెడ్డిలు బహుమతులు అందజేశారు. షేక్ కార్పొరేషన్ డైరెక్టర్, వైద్య విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఎస్ఎం బాషా, మండల కన్వీనర్ వెన్నపూస వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీ సోము దుర్గారెడ్డి, పీడీలు అంజిరెడ్డి, సాంబశివరావు, మాజీ ఎంపీపీలు ఇత్తడి దేవదానం, గోళ్లపాటి మోషే, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ కేవీ రెడ్డి, సాగర్ ప్రాజెక్ట్ మాజీ వైస్ చైర్మన్ సద్ది పుల్లారెడ్డి, కౌన్సిలర్‌లు ఆవుల జ్యోతి, మేడం మోహన్‌రెడ్డి, సర్పంచ్ కేసరి రాంభూపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు చంద్రగిరి గురవారెడ్డి, ఉడుముల వెంకటరెడ్డి, నాయకులు ఇరుగుల శ్రీనివాసరెడ్డి, శీలం శ్రీనివాసరెడ్డి, కర్నా వెంకటరెడ్డి, పీడీలు అంజిరెడ్డి, నరసింహారెడ్డి, ప్రసాద్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

గిద్దలూరు రూరల్: సంక్రాంతి పండగ సందర్భంగా ప్రజా సంకల్ప వేదిక రాష్ట్ర అధ్యక్షుడు మదిరె రంగసాయిరెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని కొంగలవీడు గ్రామం అంకాలమ్మ ఆలయం ఆవరణలో ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీల్లో పాల్గొన్న విజేతలకు కూలర్, గ్రైండర్, రైస్ కుక్కర్ వంటి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన సంప్రదాయబద్ధమైన వ్యవహారాలు కళ్లకు కట్టినట్లు కనిపించే విధంగా ముగ్గులు ప్రతి ఒక్కరినీ ఆకర్షింపజేశాయన్నారు. సంక్రాంతి పండగ ప్రకృతి పండగ అని అన్నారు. బ్రహ్మారెడ్డి ప్రజా వైద్యశాల డాక్టర్ భూమా బాలనరసింహారెడ్డి, న్యాయవాది హిమశేఖర్‌రెడ్డి, జయరామిరెడ్డి పాల్గొన్నారు.

పుల్లలచెరువు: సంక్రాంతి సందర్భంగా పుల్లలచెరువులో ఆదివారం ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. పోట్లపల్లి లక్ష్మీనరసమ్మ చలమయ్య ఫౌండేషన్ అధ్యక్షుడు బాలకృష్ణ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించగా 60 మంది బాలికలు ముగ్గులు పోటీల్లో పాల్గొన్నారు. గెలుపొందిన వారికి మొదటి రూ.3500, రెండో రూ.2500, మూడో రూ.1500 బహుమతులను అందచేశారు. అనంతరం పాటకచేరి నిర్వహించారు.



బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు



ముగ్గుల పోటీలు తిలకిస్తున్న నిర్వాహకులు

'మానవతా' ఆధ్వర్యంలో ముగ్గులపోటీలు

మార్కాపురం: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మనవతా సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం పట్టణంలోని నాయుడు బజారులో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. సీనియర్ విభాగంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను కె.సుభాషిని, కె మంజుల, నాగమణి, జూనియర్స్ విభాగంలో వై.రాగిణి, కె.త్రివేణి, కీర్తి గెలుపొందారు. సంస్థ అధ్యక్షుడు ఎస్.వెంకటేశ్వర్లు, ఆర్గనైజర్ గుంటక వనజాక్షి, సెక్రటరీ గుంటక చెన్నారెడ్డి, సభ్యులు ఆర్కెజి నరసింహం, ఓం సాయి వికాస్ ప్రిన్సిపాల్ చలమయ్య, ఎస్‌వీకేపీ డిగ్రీ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ డేవిడ్ లివింగ్‌స్టన్, వెంకటేశ్వర ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ రత్నంశెట్టి తదితరులు పాల్గొన్నారు.

ఫుడ్ ఫ్యాక్టరీలో అగ్ని ప్రమాదం

- సుమారు రూ.50 కోట్లకు పైగా నష్టం



ఫ్యాక్టరీ ప్రతినిధులతో మాట్లాడుతున్న డీఎస్పీ, సీఐ, ఎస్సై

కురిచేడు: మండలంలోని ఆవులమంద గ్రామ పంచాయతీ పరిధిలోని ముష్టగంగవరం గ్రామ సమీపంలో గుండ్లకమ్మ వాగు పక్కన ఎస్‌హెచ్ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ శనివారం అర్ధరాత్రి అగ్నికి ఆహుతైన విషయం విదితమే. యూనిట్ జనరల్ మేనేజర్ బీఎస్ఎల్ ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం సాయంత్రం 6 గంటలకు సిబ్బంది ఇళ్లకు వెళ్లిపోయారు. సుమారు 7 గంటల సమయంలో యూనిట్‌లో నుంచి పొగలు వస్తున్నట్లు సమాచారం అందింది. సమీప గ్రామంలో ఉంటున్న సిబ్బంది నాగార్జున అనే సిబ్బందికి ఫోన్ చేసి ఫ్యాక్టరీ వద్దకు పంపారు. లోపల వ్యాక్యూం పైపులు పేలి మంటలు వస్తున్నాయని తెలిపాడు. యూనిట్‌లో ఉన్న కార్బన్ డై ఆక్సైడ్ సిలిండర్లతో మంటలను 70 శాతం అదుపుచేశారు. ఆ తర్వాత 9 గంటల సమయంలో వినుకొండ, యర్రగొండపాలెం నుంచి అగ్నిమాపక వాహనాలు వచ్చి రాత్రి 2 గంటల వరకు శ్రమించి మంటలను అదుపుచేశాయి. యూనిట్‌ను దర్శి డీఎస్పీ అశోకవర్ధన్, త్రిపురాంతకం సీఐ పాపారావు, కురిచేడు ఎస్సై దేవకుమార్ ఆదివారం ఉదయం సందర్శించారు.

ఆదివారం సాయంత్రం ఫిర్యాదు

ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ అగ్నిప్రమాదానికి గురై నష్టం వాటిల్లిందని యూనిట్ జనరల్ మేనేజర్ ప్రసాద్ ఆదివారం సాయంత్రం స్థానిక పోలీసుస్టేషనులో ఫిర్యాదు చేశారు. రూ.150 కోట్లతో యూనిట్ నిర్మాణం చేశామని, అగ్నిప్రమాదం జరిగి ముఖ్యమైన మిషనరి కాలిపోవడం వల్ల సుమారు రూ.50 కోట్లకు పైగా ఆస్తి నష్టం వాటిల్లిందని ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఎస్సై ఎం.దేవకుమార్ తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఇష్ట కామేశ్వరిని దర్శించుకున్న తెలంగాణ హైకోర్టు జడ్జి



తెలంగాణ హైకోర్టు జడ్జి లక్ష్మీనారయణకు బొకే అందజేస్తున్న అధికారులు

యర్రగొండపాలెం: సంక్రాంతి పండగ సందర్భంగా తెలంగాణ హైకోర్టు జడ్జి లక్ష్మీనారాయణ ఆదివారం మండలంలోని ఇష్టకామేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన భోగి మంటలు వేశారు. తహసీల్దార్ కె.రవీంద్రరెడ్డి, పాలుట్ల పంచాయతీ కార్యదర్శి నాగేశ్వర నాయక్, ఎస్టీ సెల్ నాయకుడు హనుమా నాయక్ మర్యాద పూర్వకంగా ఆయన్ను కలిసి బొకే అందజేశారు.

తాగునీటి కోసమే సాగర్ జలాలు

కురిచేడు: నాగార్జున సాగర్ కాలువ ద్వారా విడుదల చేస్తున్న జలాలు కేవలం తాగునీటి అవసరాలకే అని డీఈఈ విజయలక్ష్మి తెలిపారు. నోటిఫైడ్ చెరువులు నింపుకోవాలని, నాన్ నోటిఫైడ్ చెరువులకు నీరు మళ్లిస్తే క్రిమినల్ కేసులు పెడతామని హెచ్చరించారు. జిల్లా ప్రజల తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని నీరు విడుదల చేసినట్లు ఆమె తెలిపారు. రైతులు అర్థం చేసుకుని తమకు సహకరించాలన్నారు. కాలువపై పహారాసిబ్బందిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు

సాక్షి క్లాసిఫైడ్స్

Real Estate

- గుంటూరు జిల్లాలో గోరంట్ల, లాం, JKC రోడ్డు, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండ X రోడ్డు, రాజధానిలోని ప్లాట్లు పొలములు అ॥కొ॥. 9948779955 [G-8640]
- సెంటు"లక్షా అరవై వేలు" మాత్రమే. 316చ.గ నార్త్ & ఈస్ట్ కార్నర్ ఫ్లాట్. 60అ.లరోడ్డు EMI సౌకర్యం కలదు. 3సం॥లలో మీ పెట్టుబడి రెట్టింపు. రఫీ. చిలకలూరిపేట. 9573625599 [G-397]

Services

- వ్యవసాయ భూములకు, రైతులకు, ఇండస్ట్రీలకు, వ్యాపారస్తులకు, పర్సనల్స్‌కు తక్కువ వడ్డీకి సహాయం చేయబడును. సంప్రదించండి: Ph : 7997441253 [H-801567]

మ్యారేజ్ సర్వీస్

- మధువర్షిణి మ్యారేజెస్ : గత 21 సం॥లుగా అన్ని కులముల వారికి 1వ/2వ పెండ్లి సంబంధములు కుదుర్చుచున్న సంస్థ. సం॥ తోట రవినాయుడు (టీచర్), అన్నవరప్పాడు - ఒంగోలు. ✆ 93921 92193 [O-192067]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

వధువు కావలెను

- కులపట్టింపు లేదు/రిటైర్డ్ Govt పెన్షనర్స్/ సింగిల్ పర్సన్ /ఎలాంటి భాదర బంధీ, భార్యతలులేని, 45 సం॥/ఆపైన, ఆరోగ్యంగలవధువు జీవిత భాగస్వామి కావలెను. ✆ 74161 63403, 94404 04547 [O-192064]

Wanted

- ఒంగోలు పట్టణ వివాహిత మహిళలకు ప్రముఖ కంపెనీలో పర్మనెంట్ జాబ్ అవకాశం Q:డిగ్రీ పాస్,A:30సం॥పైన జీ॥17,000/-సం॥ ✆ 90006 34709, 92471 24530. [O-192069]
- ఒంగోలు సుందరయ్యభవన్ రోడ్‌లోగల విజయ షుగర్ హాస్పిటల్ నందు పనిచేయుటకు అనుభవం గల లేడీ డాక్టర్ (F) కావలెను. మంచి జీతం కలదు. ✆ 88856 46777 [O-192065]
- మా షాపునందు లేడీ టెలీకాలర్స్ కంప్యూటర్ ఆపరేటర్స్ (మేల్) కావలెను. Con: శ్రీ బాపూజీ కాంప్లెక్స్, షాప్ నెం. 45, ఒంగోలు. ✆ 89214 11713 [OA-183]
- రిలయన్స్ పెట్రోల్ బంకు చీమకుర్తి నందు సూపర్ వైజర్ (కంప్యూటర్) డిగ్రీ, పంపు బాయ్స్ (8 to 10th) ఎలక్ట్రీషియన్ (ITI) కావలెను. సంప్రదించండి.✆ 94409 11660 [O-759039]
- మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా యాడ్స్ పంపిస్తూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. 7702518530, 8019341329. [M-1167593]
- ఉచితంగా కంప్యూటర్, స్పోకెన్ ఇంగ్లీష్,ఎలక్ట్రీషన్ & బ్రాడ్‌బ్యాండ్ టెక్నీషియన్ కోర్సును నేర్పించి ఉద్యోగం చూపించబడును. ఉచిత వసతి+భోజనం. వ:18-35సం॥, గుంటూరు. ✆ 9133444985/ 89 [G-824533]
- మా ఆఫీసు న్యూ ఫ్రాంచేజీ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్ టైమ్ / ఫుల్ టైమ్ గా వర్క్ చేస్తూ 15వేలు ఆపైన సంపాదించే అవకాశం. సంప్ర॥ 9177736926. [M-1167599]

తాజా వార్తల కోసం లాగాన్ అవ్వండి www.sakshi.com

వెలకట్టలేని ఆనందం

- ఆఫ్రికాలో ఉద్యోగం చేస్తూ ఏటా సంక్రాంతికి ఇంటికొస్తున్న ఎన్నారై రవి
- తూర్పువీరాయపాలెంలో సందడి



ఇంట్లో తల్లితో..



బంధువులతో కలసి పిండి దంచుతున్న ముప్పరాజు రవి

దర్శి: ఎక్కడున్నా పండగకు ఇంటికొస్తే ఆ ఆనందమే వేరు. బంధువులు, స్నేహితులతో కలిసి గడిపే ఆ క్షణాలు ఎన్నటికీ మరువలేని తీపి గురుతులు..!! దర్శి మండలం తూర్పు వీరాయపాలేనికి చెందిన ముప్పరాజు వెంకట రవి ఏడేళ్లుగా ఆఫ్రికా ఖండంలోని జాంబియా దేశంలో లుసాకా కాప్టెల్ సిటీలో ఎర్త్ మూవింగ్ ఎక్విప్‌మెంట్స్ ఆపరేషనల్ మేనేజర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. ఏటా డిసెంబర్ నెలాఖరులో వచ్చి సంక్రాంతి పండగకు బంధువులతో ఆనందంగా గడిపి వెళ్తుంటారు. తాను ఎన్నారై అని మరచిపోయి పిండి దంచడం, పిండి వంటకాల తయారీలో సహాయం చేయడం లాంటి పనుల్లో నిమగ్నమై పండగ వాతావరణాన్ని ఆస్వాదిస్తున్నారు. స్నేహితులు, బంధువులకు ఆఫ్రికా నుంచి బహుమతులు తీసుకువచ్చి ఇస్తుంటారు. అంతే కాదు తమ పొలంలో పంటలను పరిశీలించి సూచనలు సలహాలు ఇస్తుంటారు.

ప్రభుత్వ పనితీరు బాగుంది

మాది కమ్మ సామాజిక వర్గం. గతంలో చంద్రబాబు ప్రభుత్వంలో భూ ఆక్రమణలు జరిగాయి. మా గ్రామంలో రోడ్లు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారు. జన్మభూమి కమిటీలు ప్రభుత్వ పథకాలను దుర్వినియోగం చేశాయి. ఇప్పుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో అలాంటి పరిస్థితులు లేవు. కక్ష సాధింపులు లేవు. వలంటీర్లు అందరికీ పథకాలు అందిస్తున్నారు. మా గ్రామంలో ఎలాంటి గొడవలు లేకుండా ప్రశాంతంగా పండగ చేసుకుంటున్నాం. చంద్రబాబు హయాంలో వర్షాలు లేక, పంటలు పండక విదేశాల్లో ఉద్యోగానికి వెళ్లా. ప్రస్తుతం రైతుల పరిస్థితి బాగానే ఉంది. నేను ఉద్యోగంలో బాగానే స్థిరపడ్డాను. ఇక్కడకు వచ్చినప్పుడు వ్యవసాయంపై మక్కువతో మా పొలాలు కూడా చూసుకుంటుంటా. సంక్రాంతి తర్వాత ఆఫ్రికా వెళ్లి మళ్లీ ఏడాదికి వస్తా.

– ముప్పరాజు వెంకటరవి























బూచేపల్లి సంక్రాంతి శుభాకాంక్షలు



బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి

దర్శి: నియోజకవర్గ ప్రజలకు మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన కార్యాలయం ఆదివారం ఒక ప్రకటన విడుదల చేసింది. ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, రైతులకు పాడిపంటలు సమృద్ధిగా పండాలని బూచేపల్లి ఆకాంక్షించారు.

వాటర్ ట్యాంక్‌లకు మరమ్మతులు

దొనకొండ: స్థానిక శివాజీనగర్, అరబస్తాన్ వీధిలో వాటర్ ట్యాంక్‌లు మరమ్మతులకు గురయ్యాయి. ఈ సందర్భంగా గ్రామస్తులు కోరిక మేరకు ప్రభు చారిటబుల్ నిర్వాహకులు ఆదిమూలపు ప్రభుదాసు వాటర్ ట్యాంక్‌లకు మరమ్మతులు చేపట్టి ట్యాప్‌లు బిగించారు. ప్రజలు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



1987-88 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు



మార్కాపురం : గురువులతో పూర్వ విద్యార్థులు

రాచర్ల: అనుమలవీడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెందిన 1987–88 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం సమావేశమయ్యారు. సుమారు 27 సంవత్సరాల అనంతరం అనుమలవీడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కలుసుకున్న పూర్వ విద్యార్థులు ఒకరినొకరు యోగక్షేమాలు అడిగి తెసుకున్నారు. సేవా కార్యక్రమాల నిర్వహణ కోసం కార్యనిర్వహణ కమిటీని ఎన్నుకున్నారు. పూర్వ విద్యార్థులు హిందీ పండిట్ షేక్ నాయకులు గారి షేక్షావలి, అంబవరపు శ్రీనివాసరెడ్డి, రమణ, పిడతల మాధవి, షేక్ మగ్బుల్, బత్తుల కృష్ణమూర్తి, షేక్ బురుజుల ఖాదర్‌వలి పాల్గొన్నారు.

మార్కాపురం ఏబీఎంలో..

మార్కాపురం: మార్కాపురం పట్టణంలోని ఏబీఎం పాఠశాలలో 2001–02లో పదో తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం స్థానిక హవేలీ ఫంక్షన్ హాల్లో ఘనంగా సాగింది. చదువు చెప్పిన గురువులు, ప్రధానోపాధ్యాయులు రామకృష్ణారెడ్డి, సరోజినీదేవి వసంత రాజకుమారి, పీఈటీ ప్రసాదరావు, ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన షేక్ బాబును తోటి విద్యార్థులు అభినందించారు.

క్రీడా పోటీలు అభినందనీయం



కబడ్డీ క్రీడాకారులతో మాజీ ఎమ్మెల్యే ఉడుముల

కొనకనమిట్ల: సంక్రాంతి పండగ సందర్భంగా గ్రామాల్లో క్రీడలు నిర్వహించి సంప్రదాయలను కొనసాగించడం అభినందనీయమని వైఎస్సార్ సీపీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి పేర్కొన్నారు. గొట్లగట్టులో గ్రామ వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉమ్మడి ప్రకాశం జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణయాదవ్, జెడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలతో కలిసి ఆయన ప్రాంభించారు. జిల్లా నుంచి మొత్తం 30 జట్లు పోటీల్లో పాల్గొంటున్నాయి. ఆదివారం నిర్వహించిన పోటీలలో వింజవర్తిపాడు, కె.నాగంపల్లి, గరిమినపెంట, కొండారెడ్డిపల్లి, గొట్లగట్టు, బ్రాహ్మణపల్లి, గొట్లగట్టు శివాజి, రాహేల్ టీములు నువ్వా–నేనా అన్న రీతిలో తలపడ్డాయి. పార్టీ నేతలు మోరా శంకర్‌రెడ్డి, సూరవరపు పెదవెంకటరెడ్డి, దొంతిరెడ్డి వెంకటరెడ్డి, ఉడుముల కాశిరెడ్డి, ఏలూరి సంజీవరెడ్డి, సీసీకెఆర్ శ్రీను, గాడి కోనేటిరెడ్డి, కోటపాటి వెంకటకొండయ్య, పోటీల నిర్వాహకులు గోనుగుంట్ల శ్రీనివాసులు, పోలసాని నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులకు దుప్పట్ల పంపిణీ

అర్థవీడు (కంభం): స్పందించే హృదయాలు చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో మునగాల దామోదర్ ఆర్థిక సాయంతో వారికి సంబంధించిన 76 జయంతి సందర్భంగా మండల కేంద్రం అర్థవీడు ఇందిరానగర్ నివసిస్తున్న 42 గిరిజనుల కుటుంబాలకు వస్త్రాలు, దుప్పట్లు ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పులి శ్రీనివాసులు మాట్లాడుతూ కేవలం ఏడాది కాలంలోనే తమ ట్రస్ట్ పలువురు ఎంతగానో సహాయ సహకాలు అందిస్తున్నారని తెలిపారు. అందరి స్ఫూర్తితో ఈ ఏడాది కూడా తమ సేవా కార్యక్రమాలు నిర్వహించి, విస్తృత పరచనున్నారని ఆయన తెలిపారు. స్పందించే హృదయాలు చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు బాల రంగారావు, వాలంటీర్ బాలాజీనాయక్ పాల్గొన్నారు.



భక్తి శ్రద్ధలతో గోదాదేవి కళ్యాణం

మార్కాపురం టౌన్: సంక్రాంతి పర్వదినం సందర్భంగా ఆదివారం పట్టణంలోని వివిధ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో భోగి పండుగ సందర్భంగా గోదాదేవి సమేత రంగనాథుని కళ్యాణం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ధనుర్మాసం సందర్భంగా కంభం రోడ్డులోని ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయంలో భోగి మంటలు వేశారు. అనంతరం గోదాదేవి కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. అమలక లక్ష్మీ నారాయణస్వామి (వెంకచ్చమ్మ గుడి) ఆలయంలో గోదాదేవి, రంగనాథ స్వామి కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించారు.

పొదిలి: విశ్వనాథపురంలోని రామాలయం, పాతూరులోని వెంకటేశ్వర ఆలయంతోపాటు పలు ఆలయాల్లో శ్రీ గోదా రంగనాధుల కళ్యాణ ఉత్సవం సోమవారం వైభవంగా సాగింది. కళ్యాణం నిర్వహించిన దంపతులకు పట్టువస్త్రాలు అందజేశారు.



















